OTHER STORIES

# STUDENTS DONATE TO FOUNDATION FOR HARMONY

DC CORRESPONDENT
WARANGAL, NOV. 26

The Kakatiya Institute of Technology and Science, Warangal (KITSW), student activity centre, NCC club cadets have donated ₹6,000 for National Foundation for Communal Harmony, an autonomous organisation under the ministry of home affairs, New Delhi, said the principal Prof. K. Ashoka Reddy.

The amount was sent through DD in favour of the National Foundation for Communal Harmony.

The KITSW NCC cadets collected the above amount during the celebrations of the communal Harmony campaign week i.e. November 19 to 25, at KITS Warangal campus from staff and students.

The main motto of this program is 'help children' and rendered destitute in violence, he added. On the occasion Rajya Sabha MP, KITSW secretary and correspondent, capt. V. Lakshmikantha Rao, treasurer P. Narayana Reddy, NCC officer LT. Dr M. Ranadheer Kumar, cadet senior officer Rohith Chandra have appreciated their kind gesture towards the national community and especially towards children.

■ THE KITSW NCC cadets collected the above amount during the celebrations of the communal Harmony campaign week i.e. November 19 to 25, at KITS Warangal campus.

# కిట్స్ విద్యార్థుల చేయూత



ప్రిన్సిపాల్‌కు విరాళం అందజేస్తున్న విద్యార్థులు

**హసన్‌పర్తి, నవంబరు 26:** ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ, స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ విద్యార్థులు సేకరించిన రూ.6 వేల నగదును సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డికి అందజేశారు. నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోనిని పురస్కరించుకుని ఆర్థికసాయం అందజేసినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా చిన్నపిల్లల రక్షణ కోసం సాయం అందించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, డీన్ రమేశ్‌రెడ్డి, పీఆర్వో దాసరోజు ప్రభాకరాచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 27 November 2018
andhrajyothy.epaper-origin.readwhere.cc

# కిట్స్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థుల విరాళం



మన తెలంగాణ/హసన్‌పర్తి : కిట్స్ వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్ ఆక్టివిటి సెంటర్ ఎన్‌సిసి క్లబ్ క్యాడెట్స్ కిట్స్ కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థుల నుండి రూ.6000 జమ చేశారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూవల్ హార్మోనిని పురస్కరించుకొని కిట్స్ ఎన్‌సిసి విద్యార్థులు రూ.6 వేలు డొనేట్ చేశారని తెలిపారు. కిట్స్ విద్యార్థులు కులమతాలకతీతంగా డబ్బులను జాతి నిర్మాణం కోసం, సమైక్యతను నిలబెట్టుట కోసం సర్వమతాలు సమానమని నిరూపించుకున్నారని తెలిపారు. అనంతరం కిట్స్ ఎన్‌సిసి క్యాడెట్స్‌ను కిట్స్ సెక్రటరి, కరస్పాండెంట్, రాజ్య సభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మి కాంతారావు, ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ ప్రోగ్రాంలో కిట్స్ సాక్ చైర్మన్ ప్రొఫెసర్ కె.శ్రీధర్, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రణధీర్‌కుమార్, కిట్స్ సీనియర్ అండర్ ఆఫీసర్ వి.రోహిత్‌చంద్ర, వంద మంది ఎన్‌సిసి క్యాడెట్‌లు పాల్గొన్నారు.

మన వరంగల్
Tue, 27 November 2018
epaper.manatelangana.news/c/34365657